క్లుప్తంగా

కాలువల్లో బ్లీచింగ్


సూరంపేట కాలువల్లో బ్లీచింగ్ వేస్తున్న సిబ్బంది

సీతానగరం: మండలంలోని గ్రామాల్లో దోమల నివారణకు సున్నంతో కూడిన బ్లీచింగ్‌ను కాలువలు, పిచ్చిమొక్కలున్నచోట గుంటల వద్ద చల్లుతున్నట్లు ఈఓపీఆర్డీ కె.కుమారవర్మ తెలిపారు. ఈ మేరకు సూరంపేట, చిన్నారాయుడుపేట, మరిపివలస, పెదభోగిలి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో దోమల నివారణమందు వేయడాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా వ్యాధిలక్షణాలున్నాయని ప్రకటనలు రావడంతో ముందు జాగ్రత్తచర్యగా దోమలు నివారణ మందులు వేయడం, శుద్ధి చేసిన తాగునీరు పంపిణీ చేయాలని సూచించామన్నారు.

వృద్ధులకు ఇళ్లవద్దకే రేషన్

- సబ్‌కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ


నర్సిపురంలో రేషన్ డిపోను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ

పార్వతీపురం రూరల్: దివ్యాంగులు, 65సంవత్సరాలు పైబడిన వారికి ఇంటివద్దనే రేషన్ అందించనున్నట్లు పార్వతీపురం సబ్‌కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మండలంలోని నర్సిపురం గ్రామంలో గల రేషన్ డిపోలను తనిఖీ చేశారు. దివ్యాంగులు, 65ఏళ్ల పైబడిన వారు చౌకధరల దుకాణాల వద్దకు రావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. వారి ఇళ్లవద్దకే రేషన్ పంపిణీ జరుగుతుందన్నారు. నిత్యావసర సరుకుల నిల్వలు సరిపడా ఉంటాయని, ఎవరికీ అందవన్న అనుమానాలు వద్దన్నారు. ఈ మేరకు రేషన్ డిపో సిబ్బందితో కలిసి ఓ వృద్ధురాలి ఇంటికి వెళ్లి రేషన్ బియ్యాన్ని అందించారు. ఉదయం విధిగా 8గంటలకే సరఫరా ప్రారంభం కావాలని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బెలగాంలోని చౌకధరల దుకాణాలను సబ్‌కలెక్టర్ పరిశీలించారు.

కొట్లాటలో గాయాలు

పార్వతీపురం రూరల్: జిల్లా కేంద్రంలో గ్రామదేవతల పండగ సందర్భంగా బంగారమ్మ తల్లి ఆలయ సమీపంలో ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం రాత్రి పౌరాణిక నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని చర్చివీధి, జగన్నాథపురం ప్రాంతాలకు చెందిన కొంతమంది యువకులు వీక్షించడానికి వెళ్లి అక్కడ చేసిన అల్లరిచేసి గొడవకు దారితీసింది. దీంతో చాకలి బెలగాం ప్రాంతానికి చెందిన డి.కృష్ణ అనే వ్యక్తిపై చర్చివీధి, జగన్నాథపురం వాసులు దాడిచేసి తలపై గాయం చేయడంతో స్థానికులు జిల్లా కేంద్రాస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మళ్లీ చర్చివీధి, జగన్నాథపురం ప్రాంతానికి చెందిన యువకులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణపై అలాగే చాకలిబెలగాంకు చెందిన స్థానికులపై వైద్యుల ఎదురుగానే దాడికి పాల్పడ్డారు. ఈ మేరకు ఆస్పత్రి అవుట్‌పోస్టింగ్ సిబ్బంది తెలిపారు. బాధితుల నుంచి ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించినట్లు ఆస్పత్రి అవుట్‌పోస్ట్ పోలీసులు తెలిపారు. పట్టణ పోలీసు స్టేషన్‌కు వివరాలు పంపనున్నట్లు పేర్కొన్నారు.

రేషన్ డిపో వద్ద పడిగాపులు కాస్తూ..



కోటా..పాట్లు..!

- కిలోమీటర్ల మేర బియ్యం మోస్తూ అవస్థలు
- రేషన్ డిపో వద్ద పడిగాపులు
- గత ప్రభుత్వంలో సేవలను గుర్తుచేసుకుంటూ ఆవేదన


ఎవరైనా కాస్త సాయం చేయండయ్యా..






తమ పేరు పిలిచే వరకు చెట్టు నీడే గతి

పార్వతీపురం రూరల్:

మండలంలోని డోకిశీల పంచాయతీ పరిధిలో ఉన్న దాదాపు 16 గిరిజన గ్రామాల నుంచి ఎండీయూ వాహనాలతో ఇళ్ల వద్దకే రేషన్ సరుకుల పంపిణీ వ్యవస్థను కూటమి ప్రభుత్వం రద్దుచేసింది. దీంతో దాదాపు 8కిలోమీటర్ల దూరం నుంచి డోకిశీల కేంద్రంలో ఉన్న రేషన్ డిపోకు లబ్ధిదారులు వచ్చి పడిగాపులు కాయాల్సి వస్తోంది. రేషన్ బియ్యం కోసం తమ రోజువారీ ఉపాధి పనుల సైతం పక్కన బెట్టి ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. గిరిజన ప్రజలు గత ప్రభుత్వంలో అందిన సేవలను గుర్తుచేసుకుంటూ దిగ్భ్రాంతికి గురవుతూ ఇచ్చిన రేషన్ బియ్యాన్ని తలపై, సైకిల్‌పై అలాగే అదనపు భారంతో ఆటోల్లో చార్జీలు వెచ్చిస్తూ రేషన్ బియ్యాన్ని తీసుకువెళ్లే దుస్థితి నెలకొంది. వృద్ధులకు ఇళ్ల వద్దకే రేషన్ పంపిణీ చేస్తామని చెప్పిన వాగ్దానం కూడా ఎక్కడా కానరాకపోవడంతో వృద్ధులు సైతం రేషన్ డిపో వద్ద నేలపై కూర్చుని వరుసలో తమ వంతు వచ్చేవరకు పడిగాపులు కాస్తూ అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇది ముమ్మాటికీ బలహీన వర్గాలు, పేదవారిపై కక్షసాధింపు చర్యేనని గిరిజన సంఘం నాయకులు ప్రభుత్వం తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పథకాలతో పేదవారిని ఆర్థికంగా అభివృద్ధి వైపు నడిపించాల్సిందిపోయి ఈ విధంగా రోడ్డుపాలు చేసే తీరు సరికాదని మండిపడుతున్నారు.

మలేరియా జ్వరాలపై ముందస్తు జాగ్రత్తలు చేపట్టండి


బలిజిపేట పీహెచ్‌సీ నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారిణి క్రాంతికిరణ్మయి, సిబ్బంది

బలిజిపేట: మలేరియా జ్వరాలు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని బలిజిపేట పీహెచ్‌సీ వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి అన్నారు. మలేరియా మాసోత్సవాల సందర్భంగా బలిజిపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు మలేరియా మాసోత్సవాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి హెల్త్‌క్లినిక్‌లో కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. గ్రామాల్లో ప్రజలు మలేరియా బారిన పడకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ నెలలో మలేరియా జ్వరాలు ఎక్కువగా సోకే అవకాశాలున్నందున అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో ప్రజలకు మలేరియా వ్యాధి సోకకుండా, పరిసరాలను పరిశుభ్రగా ఉంచుకోవాలని అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ నాయకురాలు ఇందిర


బందలుప్పిలో ఆశ వర్కర్లతో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకురాలు ఇందిర

పార్వతీపురం రూరల్: ఆశవర్కర్స్, యూనియన్ కమ్యూనిటీ హెల్త్‌వర్కర్స్, పెండింగ్ జీతాలు, లేబర్ కోడ్‌ల రద్దు, కనీస వేతనాల అమలు తదితర ప్రధాన డిమాండ్లతో దేశవ్యాప్తంగా జూలై 9న నిర్వహించే చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకురాలు ఇందిర కోరారు. ఈ మేరకు మంగళవారం పార్వతీపురం మండలంలోని డోకిశీల, బందలుప్పి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆశవర్కర్ల సమావేశాల్లో ఆమె పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక కర్షక సంఘాలు చేపడుతున్న సమ్మెలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. లేబర్ కోడ్‌లను అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన చేసే హక్కును కూడా కోల్పోతారని, అలాగే దేశంలో కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆశ, కమ్యూనిటీ హెల్త్‌వర్కర్ల సమస్యలు పరిష్కరించి కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అలాగే ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి పనిభారం తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో పద్మ, కామాక్షి, త్రివేణి, లక్ష్మి, రజని, విశాలాక్షి తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సందర్శన


పీహెచ్‌సీ రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ పద్మావతి

సీతానగరం:

కరోనా వ్యాప్తి చెందుతుతున్న కారణంగా ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం వైద్యాధికారులు, సిబ్బందిపై ఉందని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కేవీఎస్ పద్మావతి అన్నారు. ఈ మేరకు సీతానగరం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆమె మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా వ్యాప్తి చెందుతోందని, దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారు, గర్భిణుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అనంతరం అధికార సిబ్బంది హాజరు రికార్డులను, మందుల నిలవలు, పీహెచ్‌సీకి వస్తున్న రోగుల సంఖ్య, మందుల నిల్వలను పరిశీలించారు. పీహెచ్‌సీలో జరుగుతున్న ఆశవర్కర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. అనంతరం శిథిలావస్థకు చేరిన భవనాల్ని పరిశీలించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఎస్వీ రమణ, హెల్త్ సూపర్‌వైజర్లు భవాని, శర్మ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం విజయవంతం చేద్దాం

- మున్సిపల్ వైస్‌చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్ గిరిరఘు


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు, మున్సిపల్ వైస్‌చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్ గిరిరఘు

సాలూరు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు ఏడాదవుతున్న క్రమంలో ఇచ్చిన హామీలను అమలుచేయకుండా రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, రైతులు అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచింది. కూటమి పాలనకు నిరసనగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన వెన్నుపోటు దినంలో పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు, మున్సిపల్ వైస్‌చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్ గిరిరఘులు కోరారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలో వారు మాట్లాడుతూ, సూపర్‌సిక్స్ పథకాలతో పాటు, 2014–19 మధ్య టీడీపీ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను, గత వైఎస్సార్‌సీపీ పాలనలో సంక్షేమ పథకాలనూ అమలుచేస్తామని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్‌సీలు ఇస్తామని అనేక హామీలను కూటమి నేతలు ఎన్నికల ముందు, ఎన్నికల్లోను ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు ఏడాది పాలనలో నేటికీ ఆ హామీలను అమలుచేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులు,రైతులు,నిరుద్యోగులను,అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. వెన్నుపోటు దినం కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, అభిమానులు, బాధితులైన వలంటీర్లు, ఎండీఎం ఆపరేటర్లు, మద్యం దుకాణాల నుంచి తొలగించిన బాధితులు, కూటమి పాలనలో ఉద్యోగాలు కోల్పోయిన బాధితులు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న కౌలురైతులు

బలిజిపేట: గ్రామసభలు పెట్టి కౌలు రైతులను గుర్తించి భూయజమానులతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.రమణమూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో బలిజిపేటలో తహసీల్దార్ రత్నకుమారికి వినతి పత్రం మంగళవారం అందించారు. బలిజిపేట మండలంలో సుమారు 2వేల మంది కౌలు రైతులు ఉన్నారన్నారు. గ్రామసభలు పెట్టి సభలద్వారా కౌలు రైతులను గుర్తించి వారికి అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం అందించాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాస్తవ సాగుదారుల పేరుతోనే ఈక్రాప్ నమోదు చేయాలని, కూటమి ప్రభుత్వం 2011చట్టాన్ని అమలు చేసి కౌలు రైతులకు న్యాయం చేస్తామని చెప్పిన విధంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జి.సత్యనారాయణ, రైతుసంఘం నాయకులు బి.భానుమూర్తి, ప్రజా సంఘాల నాయకులు మన్మథరావు, లక్ష్మమ్మ, గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న' కార్మికుల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి


ఎంఈఓ2కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

సాలూరు: మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ డిమాండ్ చేసింది.ఈ మేరకు మంగళవారం పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ 2కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్‌వైనాయుడు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో నాలుగు నెలల జీతాలు, రెండు నెలల బిల్లులు నేటికీ అందకపోవడం వల్ల వంట నిర్వాహకులంతా అప్పుల పాలవుతున్న పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే జీతాలు, బిల్లుల చెల్లింపులకు ఉన్న సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. పెరిగిన ధరలకు తగినట్లు జీతాలు, ముడిసరుకుల బిల్లులు పెంచాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారానికి జూలై 9న దేశ వ్యాప్త సమ్మె జరుగుతుందని, కార్మికవర్గమంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ మండల నాయకులు సుశీల, శ్రీదేవి, సీతమ్మ, పట్టణ నాయకులు రంగమ్మ, సంతోషి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేతనదారులు సమయపాలన పాటించాలి


ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్

సీతానగరం: మండలంలోని ఉపాధిహామీ పథకం వేతనదారులు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో చేసిన తీర్మానాల ఆధారంగా పనులు చేపట్టడంతో పాటు సమయ పాలన పాటించాలని ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు జోగింపేటలోని ఎరుకునాయుడు చెరువులో వేతనదారులు చేస్తున్న పనులను మంగళవారం ఆయన పరిశీలించి మేట్‌లు ఆన్‌లైన్ ద్వారా వేస్తున్న మస్తరును తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేతనదారులకు గిట్టుబాటు వేతనం, ప్రజలకు ఉపయోగ పడేవిధమైన పనులు జరగాలని సూచించారు. ఎండ తీవ్రంగా ఉన్నందున వేతనదారులు ఎండకు గురికాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా ఉదయాన్నే పనుల్లో పాల్గొనాలని సూచించారు. చల్లని నీరు,మజ్జిగ అందుబాటులో ఉండేవిధంగా చూడాలని చెప్పారు. అనంతరం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. ప్రజావసరాలకు అనుగుణంగా తాగునీరు సరఫరాకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇటీవల జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ కె.కుమారవర్మ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


వైభవంగా సిరిమానోత్సవం

పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కేంద్రం పార్వతీపురంలో కొలువైన ముగురమ్మల సిరిమానోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా ఏర్పడిన తరువాత రెండవ సారి జరిగిన పండగకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా సమీప ఒడిశా ఇతర రాష్ట్రాల నుంచి బంధువులు, భక్తులు పండగకు తరలివచ్చి అమ్మవార్లకు మొక్కుబడులు చెల్లించుకున్నారు. పట్టణంలో జరిగిన సిరిమానోత్సవ దృశ్యాలు ఇలా ఉన్నాయి. – సాక్షి ఫొటోగ్రాఫర్


ప్రత్యేక పుష్పాలంకరణలో ఇప్పలపోలమ్మ అమ్మవారు


సిరిమానుకు మొక్కుతున్న భక్తులు


సిరిమానుకు మొక్కుతున్న ఎమ్మెల్యేలు


సిరిమానును అధిరోహించిన పూజారి జన్ని రామరావు


ఘటాలతో భక్తులు


సిరిమాను ఊరేగింపులో...


ప్రత్యేక నృత్యాలు


కాళికా దేవి అవతారంలో వేషధారులు


ఇప్పల పోలమ్మ అమ్మవారి సిరిమానోత్సవం


చిరువ్యాపారుల సందడి

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోండి


తాళ్లబురిడిలో దగ్ధమైన ఇళ్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పార్వతీపురం రూరల్: మండలంలోని తాళ్లబురిడి గ్రామంలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో ఏళ్ల పైడితల్లి, లక్ష్మణనాయుడు, కండేన శ్రీను, సువ్వాన రాము, బొబ్బిలి సతీష్, బీసీక గంగులమ్మ తదితరులకు చెందిన ఇళ్లు అగ్నికి ఆహుతి అవడంతో రోడ్డుపై పడిన వారి కుటుంబాలను ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకుడు వి.దాలినాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన తాళ్లబురిడిలో పర్యటించి అగ్నిప్రమాదంలో ధ్వంసం మైన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. జరిగిన ఆస్తినష్టం అంచనా వేసేందుకు కానీ, తమకు సాయం చేసేవారు కానీ ఏ ఒక్క అధికారి కూడా బాధితుల వద్దకు రాలేదన్న విషయాన్ని తెలుసుకుని అధికారుల తీరుపట్ల అసహనం వ్యక్తం చేశారు. కట్టుబట్టలతో కుటుంబసభ్యులతో బయటపడ్డ బాధితులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

'తాగునీటి సమస్య పట్టదా..

తాళ్లబురిడిలో కలుషితనీరు తాగి రోగాల బారిన పడుతున్నామంటూ స్థానికులు వాపోయినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తాళ్లబురిడిలో ఉన్న తాగునీటి సమస్యను సంబంధిత అధికారుల వద్దకు తీసుకెళ్లి తీవ్రతను వివరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని గ్రామ